క్లుప్తంగా

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

భువనగిరి: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసంక్రమిత వ్యాధులపై మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్ఓ హాజరై వారికి సూచనలు చేశారు. రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయిశోభ, రామకృష్ణ, వీణ,సుమన్ కళ్యాణ్, ప్రోగ్రాం ఇంచార్జ్ శ్రవణ్ పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాటం

మోత్కూరు : కార్మికుల పక్షాన నిరంతరం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు బుధవారం సీఐటీయూలో చేరారు. అనంతరం మున్సిపల్ కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా డి.లింగమ్మ, ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మి, ఎస్.అండాలు, ఎం.భిక్షం, ప్రధాన కార్యదర్శులుగా ఎం.ఎల్లయ్య, అరవింద్, వెంకన్న, యాదగిరి, కోశాధికారిగా కె.స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ చామ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.కె.శ్రీను పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ,వజ్ర డెంటల్ ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ సోమవరపు రాంప్రసాద్ క్లబ్ అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వర్‌రావు, డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ జెల్ల స్వప్న, కార్యదర్శి తవిటి వెంకటనారాయణ,మాజీ శెట్టి బాలయ్య యాదవ్, బాలేశ్వర్, బండారు శ్రీనివాస్‌రావు,నర్సింగ్‌రావు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షుడు లావణ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో బుధవారం హైదరాబాద్‌లోని అగర్వాల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సంపూర్ణ, ఫయాజొద్దీన్, సిబ్బంది మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే దివ్యాంగులకు ఉచితంగా 50 సిమెంట్ బస్తాలు ఇస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడిదల నరేష్ ఇప్పల రమేష్, ఆరె ఉదయ్, బోనగిరి నర్సింగరావు, ఎల్లారెడ్డి, ఎస్.కే.షబ్బీర్, రాజు, హరి, రాయల యాదగిరి, చిలుక రేణుక, చెక్క రమేష్, చల్లూరు రేణుక, బెలాబ్, సిద్దారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి సన్మానం



హరీష్‌రావుతో బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్ : హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావును బుధవారం యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామం స్టేజీ వద్ద కాసేపు ఆగారు ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి సన్మానించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయ గిరి ప్రదక్షిణకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, కవిడె మహేందర్, నాగరాజు, మొగిలిపాక రమేష్, రేపాక స్వామి, ఆవుల సాయి, కానుగు బొట్టురాజు, కానుగు అనిల్, ఆలేరుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్, పుట్ట మల్లేష్‌గౌడ్, మొరిగాడి వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

వలిగొండ : మండలకేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహా సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందన్నారు. భీమలింగం, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాల్వలను అభివృద్ధి చేసి రైతులకు సాగు నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యానాల దామోదర్ రెడ్డి, బోడ సుదర్శన్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, ఎడవెల్లి వేమన్న తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన డబుల్ రోడ్డు పనులు

- ఆత్మకూర్(ఎం)లో నెల రోజులుగా సాగని డబుల్ రోడ్డు నిర్మాణ పనులు
- కంకర పరిచి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు



కంకర పరిచి వదిలేసిన డబుల్ రోడ్డు పనులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో చేపట్టిన డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు పనులు నత్తనడకన సాగుతున్నాయి. మోత్కూరు -రాయిగిరి మెయిన్ రోడ్డు నుంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సుమారు 2కిలో మీటర్ల మేర డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు ప్రభుత్వం రూ.1.75కోట్లు మంజూరు చేసింది. దీంతో ఈ ఏడాది జనవరిలో డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. నిర్మాణ పనుల్లో భాగంగా మోత్కూరు-రాయిగిరి మెయిన్ రోడ్డు నుంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు బీటీ, సీసీ, డివైడర్‌పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రస్తుతం మోత్కూరు-రాయిగిరి మెయిన్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు కంకర పరిచి వదిలేశారు. నెల రోజులుగా రోడ్డు పనులు సాగడం లేదు. దీంతో కంకర రోడ్డుపై రాకపోకలు సాగించక లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నామమాత్రంగా రోలింగ్ పనులు చేయడంతో దుమ్ము లేస్తోంది. కంకర రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోయి గాయాలపాలవుతున్నారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో కంకర రాళ్లు ఎగిరిపడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డంతా కంకర పరిచి వదిలిపెట్టారు. కనీసం రోలింగ్ కూడా చేస్తలేరు. దీంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాం.

– మజ్జిగ నరేష్, ఆత్మకూరు(ఎం)

గడవులోగా పనులు పూర్తి చేయిస్తాం



డబుల్ రోడ్డు నిర్మాణ పనులు 2026 మార్చి వరకు పూర్తి చేయాలని అగ్రిమెంట్ ఉంది. అప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం. ప్రస్తుతం కంకర పరిచి రోలింగ్ చేయడం జరిగింది. దుమ్ము లేవకుండా నీళ్లు పట్టిస్తున్నాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్య తీసుకుంటాం.

– సుధాకర్, పీఆర్ ఏఈ, ఆత్మకూరు(ఎం)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తుర్కపల్లి : విద్యార్థులకు షూ అందజేస్తున్న ఎమ్మెల్సీ మల్లన్న, కలెక్టర్ హనుమంతరావు

తుర్కపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మండంలోని మాదాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన పెద్ద కుమార్తె చింతపండు సక్పాల్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ హనుమంతురావు, డీఈఓ సత్యనారాయణ తో కలసి షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు, మాలతి, తహసీల్దార్ దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమై విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తన కుమార్తె చింతపండు సక్పాల్ పటేల్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యంతో పోలిస్తే కార్పొరేట్ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, డీఈఓ సత్యనారాయణ, ఎంఈఓ చందా రమేష్, ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలను చైతన్య పరచడమే 'మాస్' లక్ష్యం

మోత్కూరు : బీసీలను చైతన్య పరచడమే మన ఆలోచన సాధన సమితి (మాస్) లక్ష్యమని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కటికం నర్సింగరావు అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 65 శాతం పైగా ఉన్న బీసీలు విద్య, వైద్య, రాజకీయంగా పూర్తిగా వెనుకబడి పోయారన్నారు. మోత్కూరు బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు లింగంపల్లి రఘువర్ధన్‌రావు, కలిమెల నర్సయ్య, రాష్ట్ర నాయకులు గునగంటి చంద్రశేఖర్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్క సత్యనారాయణ, బీసీ సంఘాల నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, పోచం సోమయ్య, దామరోజు సత్యనారాయణ, మరాటి అంజయ్య, అర్ధ ప్రతాప్, కారుపోతుల శ్రీనివాస్, బీసు మధు, బుర్ర శ్రీనివాస్, గొడిశాల వెంకన్న, పట్వారి కోటయ్య, పట్వారి అంజయ్య, మహ్మద్ రఫీ, మర్రి ఆనందం, మైబెల్లి, జహంగీర్, మనోహరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి



భువనగిరి : వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

భువనగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు లక్ష్మీనరసింహా రెడ్డి, రమణారావు అన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కమిటీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, నాగేందర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వలిగొండ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ పల్లవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్ , కృష్ణమూర్తి, ముత్యాలు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, జిలాని, సైదారెడ్డి, బిక్షపతి, వెంకటయ్య, స్వామిరాజ్, ప్రభాకర్, లింగయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ షఫీయొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు కొణతం శ్రీనివాస్, ఎస్. అశోక్‌రెడ్డి, దొడ్డి రవి, వెంకటనర్సయ్య, శ్రీను, అనంతరెడ్డి, మధుమోహన్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మిగులు భూములు పేదలకు పంచాలి



మాట్లాడుతున్న నాగయ్య

బీబీనగర్: రాష్ట్రంలోని మిగులు భూములను నిరుపేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు సంఘం జెండాను ఎగుర వేశారు. కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కనీస వేతన చట్టం అమలు చేయడంతో పాటు గుడిసెలలో నివసిస్తున్న వారందరికీ 120గజాల చొప్పున స్థలాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, జాతీయ కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్, పద్మ, ఐలయ్య, జిల్లా అధ్యక్షులు యాదగిరి, నర్సింహ, జిల్లా కార్యదర్శులు బాల్‌రాజు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



మోత్కూరు : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు పడిగెల ప్రదీప్, వెంకటేశం, రాచమల్ల రమేష్, అత్తహర్, రవీందర్, ప్రకాష్, సురేందర్, కవిత, శంకర్, శివకుమార్ పాల్గొన్నారు. మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తహర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటేశం, పీసీసీ సభ్యుడు ర వికుమార్, బాలయ్య, శివ,సుధాకర్, పాండు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, పర్రెపాటి యుగేందర్, ఎండీ.అయాజ్, బద్దం నాగార్జున్‌రెడ్డి, వెంకన్న, తండ సత్తయ్య, సూదగాని పాండు, బి.కళ్యాణ్‌చక్రవర్తి, రాచకొండ బాలరాజు గౌడ్, గుండా రాములు, ఎండీ.సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, కుర్మిళ్ల ప్రమీల, సోమనర్సమ్మ, గంజి భాగ్యమ్మ, మెంట నగేష్, కూరెళ్ల శ్రీరాములు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెడె మహేందర్ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ , సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీంద్రరావు, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, నాయకులు గూడెపు పాండు ,బాలెంల సురేష్, కడారి రమేష్ , నాగులపల్లి రమేష్, బైరెడ్డి సందీప్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్ నాయకులు జెల్ల వెంకటేశం, ఎండీ రెహాన్, పున్న రమేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రం, కొత్తపల్లి అబ్రహంకుమార్, బత్తుల నవీన్‌కుమార్, ఎండీ నాజర్, సాల్వేరు లింగం, వెంకటేశం, గురుకు శివ, ఎండీ ఖరీం, కొమ్ము శేఖర్, మన్సూర్‌అలీ, గోలుసుల ప్రసాద్, కృష్ణ, రిజ్వాన్, అజార్, రవిందర్, జానీ, నర్సింహ పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ

భూదాన్‌పోచంపల్లి : ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం కాంగ్రెస్ నాయకుడు గుత్తి బాలశంకర్ ఆధ్వర్యంలో కుర్చీలను బహూకరిరంచారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి కల్యాణ్, తంతరపల్లి భాను, గంగదేవి శ్రీశైలం, చరణ్ పాల్గొన్నారు.



భువనగిరిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



అడ్డగూడూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



భువనగిరి : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



యాదగిరిగుట్ట : జెడ్పీ ఉన్నత పాఠశాలను బంద్ చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

భువనగిరి: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు లావుడియా రాజు, ఉప్పల శాంతికుమార్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్, భవానీ,శంకర్, సతీష్, అభినవ్, అరవింద్, బన్ని, వంశీ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ చేశారు. కాగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు అనంతుల నరసింహ, రావు శ్రీను, తోటకూరి శేఖర్, బి.వెంకటేష్, అరుణ్, రాము, అనిల్, మధు, రాణి, విద్య, అరుణ, కల్పన, శ్రీవాణి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడీ కుమార్, నాయకులు కాసుల నరేష్, కంతి విక్రం, పవన్, సాయికుమార్, రవికుమార్, శ్రీకాంత్, సిద్దార్థ, వంశీ, కరుణాకర్, సందీప్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: విద్యారంగ సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో బుధవారం చేపట్టి విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లావుడియా, వెంకటేష్, రాకేష్,అఖిల్, జశ్వంత్, సంపత్,రామ్ చరన్, మణికంఠ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు సత్యనారాయణరెడ్డి, రితిక్, ప్రణయ్ ఏపూరి బుగ్గరాములు, వెంకన్న, మణికంఠ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ధరావత్ జగన్ నాయక్, మండల అధ్యక్షుడు లావుడియా వెంకటేష్ నాయక్, రాకేష్, అఖిల్, జశ్వంత్,సంపత్, రామ్ చరణ్, మణికంఠ పాల్గొన్నారు.

బీబీనగర్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, భగత్, శశి, సాయి, ఫిరోజ్, వంశీ, నితిన్ తదితరులు పాల్గొన్నారు,

పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన విద్యా సంస్థల విజయవంతమైంది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ , ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి, నాయకులు చిప్పలపల్లి బన్ని, సాయికుమార్, సారగండ్ల శివ, ప్రకాష్, శివప్రకాష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ, నాయకులు గోరుకంటి ముత్యాలు, పోతగల్ల నర్సింహ, స్వప్న, ప్రగతి, రాధిక, ఝాన్సీ, పరిమళ, మాధురి, లావణ్య, శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, దుబ్బాక జగన్, అలీ, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రయత్నాలు మానుకోవాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రయత్నాలు మానుకోవాలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం సూర్యాపేటకు వెళ్తున్న ఆయన రామన్నపేటలో కొద్దిసేపు ఆగారు. ఆయనకు స్థానిక సీపీఎం నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో కాలుష్య కారక పరిశ్రమలు నెలకొల్పే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించినా దొడ్డిదారిలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రయత్నాలు చేయడం తగదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ రిపోర్ట్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, గొరిగె సోములు, మునుకుంట్ల లెనిన్, గంటిపాక శివ, శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవన్, పుట్టల ఉదయ్, ఆముద ఆంజనేయులు, సత్యం, కూనూరు గణేష్, రాసాల రమేష్, నాగయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీలేని పోరాటం

ఆలేరురూరల్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. బుధవారం ఆలేరులో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నెల 29న వలిగొండలో నిర్వహించనున్న జిల్లా మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కనుకయ్య, జానమ్మ, పల్లె శ్రీనివాస్, పోతు ప్రవీణ్, స్వామి, సంపత్, కొరుటూరి శ్రీనివాస్, నీలమ్మ, జాహంగీర్, ఆంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మోత్కూరు : నేతన్న భరోసా పథకంలో ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని మున్సిపాలిటీ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కూరపాటి రాములు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో మున్సిపాలిటీ పద్మశాలి సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎలగందుల సత్యనారాయణ, యాదయ్య, జోగు రామచంద్రయ్య, రమేష్, శ్రీను ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

బొమ్మలరామారం : జిల్లా కేంద్రంలో ఈ నెల 20న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని మర్యాల జెడ్పీ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు నిహారిక, అక్షయ, సంధ్య, దీపిక, 9వ తరగతి విద్యార్థులు ధ్రుథు శ్రేష్ఠ, హరిష్మా, 8వ తరగతికి చెందిన వేదశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ఎంఈవో రోజారాణి, పాఠశాల చైర్మన్ జూకంటి రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

పదిరోజుల శిక్షణకు ఎంపికైన ఎన్‌సీసీ క్యాడెట్లు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్స్ తెలంగాణ బెటాలియన్ తరఫున రామ్‌నగర్‌లో నిర్వహించే పదిరోజుల శిక్షణకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ రాచమల్ల శ్రీను బుధవారం తెలిపారు. పదిమంది క్యాడెట్స్ ఎస్.డీకి ఐదుగురు ఎస్‌డబ్ల్యూకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. శిక్షణలో ఆర్మీ శిక్షణ డ్రిల్లు, ఫిజికల్ ఫిట్నెస్, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం

భువనగిరి: బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ఒగ్గు శివకుమార్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు మున్నా, అరవింద్, మహేష్, నాగేంద్రబాబు,నరసింహ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

బొమ్మలరామారం : కాంగ్రెస్ అధిష్టానం మెప్పు కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీజేపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను పక్కదారి పట్టించేందుకు కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గుండ్ల గోపాల్ గౌడ్, బీజేపి మండల అధ్యక్ష కార్య దర్శులు మాలోత్ వినోద్ నాయక్, భాస్కర్, బాలరాజ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



రత్నపురం రాజు

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని తాతానగర్‌కు చెందిన రత్నపురం రాజు ఈ నెల 12వ తేదీ నుంచి కనిపించడంలేదని అతడి తల్లి రేణుక బుధవారం భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా రాజుకు మానసిక స్థితి సరిగాలేక హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో చేరాడని, అక్కడ అతడు కొలుకోవడంతో ఇంటికి పంపించినట్లు అతడి తల్లి ఫిర్యాదులో పేర్కొటున్నట్లు పోలీసులు తెలిపారు. 12వ తేదీ సుమారు 9 గంటల సమయంలో ఇంటి నుంచి ప్రధాన రహదారి గుండా రైతు బజార్ వైపు రాజు వెళ్లినట్లు స్థానికులు చెప్పారని, అతడి ఆచూకీ తెలిస్తే పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ

అడ్డగూడూరు: మండల పరిధిలోని చౌళ్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం హైదరాబాద్ సుల్తాన్ బజార్ సీఐ గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన కుంభం నరసింహ గౌడ్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.జానయ్య గౌడ్, పిల్లి శ్రీకళ సుందర్, మాజీ ఉప సర్పంచ్ మంటిపల్లి రామచంద్రు, అంజయ్య గౌడ్, లోడే యాదగిరి గౌడ్, సోమయ్య గౌడ్ పాల్గొన్నారు.